September - 2023

సాక్షి

వ్యవసాయ పాలిటెక్నిక్‌లో ప్రవేశానికి దరఖాస్తులు

రేగిగుంట: మండలంలోని మన్నవలిలో ఉన్న రాస్ కేవీకేలో నిర్వహిస్తున్న వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలో రెండేళ్ల డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఎస్.శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కోర్సులో చేరేందుకు పదో తరగతి పాస్, లేదా ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన విద్యార్థులు అర్హులన్నారు. అసక్తి కలిగిన 18-22 ఏళ్ల విద్యార్థులు తమ 10వ తేది సాయంత్రం 5గంటల లోపు కరకంబాడి కేవీకే పాలిటెక్నిక్ కళాశాలో సంప్రదించాలన్నారు. వివరాలకు 9849951874, 7095888328 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు.

9/2023 | Tirupati(Tirupati District) | Page : 1
Source : https://epaper.sakshi.com/

ఆంధ్రప్రభ

ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించాలి

పుష్పగుచ్ఛం అందుకుంటున్న ఎమ్మెల్సీ వంటిమిట్ట

తిరుపతిరూరల్(రేగిగుంట)సెప్టెంబర్19(ప్రభ న్యూస్): రైతులు సంప్రదాయ పద్ధతులను పాటించాలని ఎమ్మెల్సీ వంటిమిట్ట నరసింహులు సూచించారు. మంగళవారం రేగిగుంట రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించడం వల్ల భూసారం పెరుగుతుందని, పంటలకు అవసరమైన పోషకాలు అందుతాయని తెలిపారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం వల్ల భూమి నిర్వీర్యమవుతుందని, ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తుతాయని అన్నారు. ఈ సదస్సులో రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించిన విధానాలను వివరించారు. ఈ సదస్సులో ఎంపీపీ ఎన్.ఎస్.ఎన్.రాజా, ఎంపీడీవో